క్లుప్తంగా

వృత్తి విద్య శిక్షణ తరగతులు



ధర్పల్లి: ధర్పల్లి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థులకు దసరా సెలవులో భాగంగా వృత్తివిద్య లో విద్యార్థులకు వైద్య వృత్తిలో నైపుణ్యం పెంపొందించడానికి చాణక్య శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిజామాబాదులోని ప్రతి భ హాస్పిటల్లో 47 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. తరగతి గదిలో నేర్చుకున్న దానికంటే చూసి చేసేదానిలో ఎక్కువ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో చాణక్య శిక్షణ కేంద్రం చైర్మన్ ప్రణీత్,వృత్తివిద్య కోర్స్ నిపుణులు దుర్గాప్రసాద్ ,రజని తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ : మండలంలోని కొండాపూర్ మైలారం గ్రామాల్లో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. కొండాపూర్ లో చారికి రూ. 31500, నూనె రవికి రూ 29 వేలు, రజితకు రూ 19 వేల చెక్కులను, మైలారంలో సుగ్యం చిన్నయ్యకు రూ 35 వేలు, మందపురం వనజకు రూ 16 వేలు, చల్ల ప్రసన్నకు రూ 30 వేలు, గాండ్ల రచనకు రూ 24 వేలు, గొర్రె సంతోష్ కు రూ 60 వేల చెక్కులను అందజేశారు. కొండాపూర్ లో కాంగ్రెస్ నాయకులు బుచ్చన్న చంద్ర గౌడ్ శ్రీధర్ ఆకుల జగన్ ఫారూఖ్ కిషోర్ గౌడ్ శ్రీనివాస్ రహీం ఇక్బాల్, మైలారంలో వంచ సాగర్ రెడ్డి మాజీ ఎంపిటిసి నరసయ్య విష్ణు చిన్నదాస్ సుగ్యం నితీష్ గొల్ల పెద్దన్న సుగ్యం రవి సంతోష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులతో ఉద్యమాన్ని చేపడుతాం

నిజామాబాద్ రూరల్: మంచిప్ప 21 ప్యాకేజీ పనులను వెంటనే ప్రారంభించాలని ఇందుకోసం రైతులతో ఉద్యమాన్ని చేపడుతామని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య అన్నారు.బుధవారం మోపాల్ గ్రామంలో రైతులతో వారి పొలాల వద్దనే కరపత్రాలు పంచుతూ మాట్లాడారు. 2018న ప్రారంభించిన ఈ పథకం పనులు సగం వరకే పూర్తయ్యాయని మిగితా పనులు పూర్తికావడానికి గాను రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసి ఆగిపోయిన పనులు పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూరల్ నియోజకవర్గం లోని ఏడు మండలాలోని 84 గ్రామాలు వాటి అనుబంధ తండాలకు ఈప్రాజెక్టుకు నీళ్లు అందుతాయని తెలిపారు. ఈ ప్రాంతం ప్రజా ప్రతినిధులు ముఖ్యంగా అధికార పార్టీ శాసనసభ్యులు చొరవ చూపి పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, సహాయ కార్యదర్శి ఏ చిన్నయ్య, రైతు నాయకులు మాజీ సర్పంచ్ దండు నరసయ్య. కే గోవర్ధన్, కే భూమన్న, మంగళపాడు చిన్న గణేష్. కైలాస్, తిరుపతి, కైలాస్ పోశెట్టి, దొరుండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నృత్య కళాకారిణికి సన్మానం

వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన నృత్య కళాకారిణి కే.శ్రీవల్లిని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం వేల్పూర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. శ్రీవల్లి ఇటీవల సావిత్రిభాయి ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మలేషియాలో నిర్వహించిన దసరా సంబరాలలో కూచిపూడి, ఆంధ్రనాట్యంలో ప్రతిభ చూపింది. దీంతో ఆమెను సత్కరించారు. శాస్త్రీయ నృత్యంలో ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు బీఆర్ఎస్ నాయకులు , తదితరులున్నారు.

మహిషాసురమర్దినిగా అమ్మవారు



నడిపల్లి గాంధీనగర్ కాలనీలో మండపం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



తాళ్లరామడుగులో వాహనాలకు పూజ చేసిన యాజమానులు

డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్ : నగరంలో, గ్రామాల్లో కొలువైన దుర్గామాత బుధవారం మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు.

ఘనంగా మహర్నవమి వేడుకలు

సిరికొండ : మండలంలో మహర్నవమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వాహన యజమానులు తమ వాహనాలకు పూజలు చేశారు.



కోటగల్లిలో మండపం వద్ద వేసిన ముగ్గు

పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

- అప్పలున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు
- ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్



కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీచేస్తున్న షబ్బీర్, ధన్‌పాల్

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వం అప్పుల కష్టాల్లో ఉన్నప్పటికీ, పేదలను ఆదుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తుందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్తాతో కలిసి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. 95 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి రూ. 95లక్షల 11,020, షాదీ ముబారక్ 349 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల 49లక్షల 40వేల 484 విలువైన చెక్కులు అందించారు. అనంతరం మహ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం వంటి పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, జావెద్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



భూపతిరెడ్డిని పరామర్శిస్తున్న మహ్మద్ అలీ షబ్బీర్

రూరల్ ఎమ్మెల్యేను పరామర్శించిన షబ్బీర్ అలీ

నిజామాబాద్ సిటీ: రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డిని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని రూరల్ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల భూపతిరెడ్డి తల్లి లక్ష్మీనర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, రాజేష్ తదితరులున్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న దాసు

ధర్పల్లి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వ ఆదుకోవాలని సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంట నష్టం చెందిన రైతులకు ఎకరానికి కనీసం రూ.30 పరిహారం అందించాలని కోరారు. కూలిపోయిన ఇళ్లకు సంబంధించి బాధితులకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులకు కనీస మద్దతు ధర అందేలా చూడాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకతీతంగా వరద బాధితులను ఆదుకోవాలన్నారు. వరదలతోనే దెబ్బతిన్న రోడ్లను నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. నాయకులు బాలయ్య, వెంకటేష్, గంగాధర్, ప్రశాంత్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారులు, కోచ్‌లకు సన్మానం



నిజామాబాద్ నాగారం: ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు, కోచ్‌లను అకాడమీ చైర్మన్ అంజయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు బుధవారం ముప్కాల్‌లో సన్మానించారు. గత నెల 25 నుంచి 28 వరకు ముప్కాల్‌లో 35వ అంతర్ జిల్లా క్రీడాపోటీలు నిర్వహించారు. ఇందులో సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ జట్లు 2025 చాంపియన్ షిప్‌ను గెలుచుకున్నాయి. ఈకార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే గంగాధర్ రెడ్డి , జాయింట్ సెక్రటరీ రాజకుమార్, ఎస్సై ప్రదీప్, దినేష్ సంజీవ్, థామస్, గంగారం, రాజు గంగారం, శ్రీకాంత్ గణేష్ రాము జావేద్ తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- 13వ డివిజన్ సారంగాపూర్‌లో ప్రజలకు అండగా నిలుస్తున్న శ్రీస్వామి వివేకానంద యూత్
- గ్రామస్తుల అభినందనలు



కుక్కల బెడద తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న యూత్ సభ్యులు (ఫైల్)

నిజామాబాద్ రూరల్: స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ మండలంలోని 13వ డివిజన్ సారంగాపూర్ శ్రీస్వామి వివేకానంద యూత్ ఆదర్శంగా నిలుస్తోంది. నాలుగేళ్ల క్రితం ఈయూత్‌ను ప్రారంభించగా, ఇందులో 29 మంది సభ్యులు ఉన్నారు.

- సారంగాపూర్ నుంచి బోధన్, నిజామాబాద్ వెళ్లే రోడ్డు నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరయ్యాయి. పనులు మాత్రం కార్యారూపం దాల్చలేదు. ఎక్కడి గుంతలు పూడ్చకుండా అలానే ఉండి పోయాయి. ఈ నేపథ్యంలో రోడ్డు చిత్తడిగా మారడంతో సమస్యను సంబందిత అధికారుల వద్దకు తీసుకెళ్లారు. సమస్య పరిష్కరమైంది.
- స్థానికంగా వీధికుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో వీధి కుక్కలు పిల్లలపై దాడులకు పాల్పడుతున్నాయి. అలాగే రాత్రి సమయంలో ప్రజలు ఆరుబయట తిరగడానికి జంకుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. స్థానిక సమస్యలను పరిష్కరించటంలో యూత్ ముందుంటుంది. దీంతో యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

ప్రతి నెల మొదటి వారంలో సమావేశం

ప్రతి నెల మొదటి ఆదివారం 29 మంది యూత్ సభ్యులు సమావేశమవుతారు. స్థానికంగా ఉన్న సమస్యలపై చర్చిస్తారు. అలాగే యూత్ సభ్యులు ప్రతినెల రూ. 100 సంఘంలో జమచేస్తారు. ఇందులో ఆపద సమయంలో బాధితులకు డబ్బులను అందిస్తున్నారు. పండుగలు, ఉత్సవాలు సమయంలో పండుగలు ఘనంగా జరుపుతున్నారు. కొత్త ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు స్వాగతాలు, వీడ్కోలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాం



మా డివిజన్ పరిధిలో సమస్యలను పరిష్కరించడంలో యూత్ సభ్యులు ముందుంటాం. సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. సమష్టిగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. శ్రీస్వామి వివేకానంద యూత్ సభ్యులు సమస్యల విషయంలో స్థానికులకు అండగా నిలబడతారు.

–బోదాసు సాయిరాం, శ్రీస్వామి వివేకనంద యూత్ అధ్యక్షుడు

సమస్యలపై చర్చిస్తాం



గత నాలుగు సంవత్సరాల క్రితం 29 మందితో శ్రీ స్వామి వివేకానంద యూత్ ఏర్పాటు చేశాం. ప్రతి నెల మొదటి ఆదివారం నెలవారీ సమావేశం నిర్వహిస్తాం .ఇందులో డివిజన్‌లోని సమస్యలపై చర్చిస్తాం. అలాగే సభ్యులం రూ. 100 చందాను సంఘంలో జమ చేస్తాం.

–పల్లపు అంజి, యూత్ ఉపాధ్యక్షుడు

ఆలయం వద్ద దసరా వేడుకలు



సిరికొండ : మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామ పరిధిలోని త్రీ హిల్స్ ఆలయం వద్ద దసరా వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయం వద్ద ఒకరోజు ముందుగా దసరా వేడుకలను నిర్వహించడం ఆనవాయితీ. జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఆలయ పూజారి గణపురం రమేష్, పురోహితులు శ్రీనివాస్ శర్మ వీడిసి చైర్మన్ తలకట్ల సాగర్ ముత్యం చందర్ నాయక్ గంగారెడ్డి తదితరులున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



సిరికొండ : మండలంలోని రావుట్ల గ్రామంలో పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి మండపం వద్ద శివపార్వతుల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించారు.

మారుమూల గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ సేవలు



నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలో మొదటిసారిగా నెలకు రూ.299 కే ఉచిత ఫోన్ కాల్స్, (అపరిమిత) 4జీ డేటా ప్లాన్ అందుబాటులో ఉందని బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం నగరంలోని గాంధీ చౌక్‌లోని బీఎస్ఎన్ఎల్ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ప్రారంభించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలో నిజామాబాద్ బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం ఉద్యోగులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నాలుగు నెలల లోపు బీఎస్ఎన్ఎల్ టవర్స్‌ను ఏర్పాటు చేసి మారుమూల గ్రామాలకు సైతం నెట్‌వర్క్ సేవలు అందిస్తామన్నారు.భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరెన్నో ఫ్యూచర్ ప్లాన్స్ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జగ్గారం, బీఎస్ఎన్ఎల్ డిస్ట్రిబ్యూటర్లు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.